
# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

**గోప్లారం ప్రేమానందం.
ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదినం సందర్భంగా గజమాలతో సన్మానించిన కొండాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు.**










తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సంగారెడ్డి నియోజకవర్గ ముఖ్య నాయకులు, పట్టణాల మండలాల పార్టీ అధ్యక్షులు కార్యవర్గం, వివిధ అనుబంధ సంఘాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొని శాలువాలతో పూలమాలతో సత్కరించి కేకులు కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు, టపాకాయలు కాల్చి సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ , పి ,నరహరి రెడ్డి మాజీ గంధాల చైర్మన్, పి.బుచ్చిరెడ్డి సి డి సి చైర్మన్, గోప్లారం ప్రేమానందం రాష్ట్ర నాయకులు, ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీస్ మాజీ డైరెక్టర్, చింత సాయినాథ్ సంగారెడ్డి నియోజక వర్గం యువ నాయకులు, చీ.బిక్షపతి జిల్లా నాయకులు, ఎస్ కే సాబేర్ జిల్లా నాయకులు,ఆర్ వెంకటేశ్వర్లు గౌడ్ పట్టణ అధ్యక్షులు, ఎం విటల్ కొండాపూర్ మండల అధ్యక్షులు, పి గోవర్ధన్ రెడ్డి కొండాపూర్ ప్రధాన కార్యదర్శి,బి నగేష్ ముదిరాజ్ ,ముదిరాజ్ మహా సభ జిల్లా కార్యదర్శి, ఎండి రుక్కుద్దీన్ కొండాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు,చీల మల్లన్న సదాశివపేట మండల అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి కంది మండల పార్టీ అధ్యక్షులు. కొత్తపల్లి చక్రి సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు, ఎండి అంజద్ మైనార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు సంగారెడ్డి టౌన్, దళిత బహుజన నాయకులు డీ విద్య నందం, జి నవీన్, ఏ రవి, డి అరుణ్, డేవిడ్, తదితరులు పాల్గొని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు.

# మల్లాపూర్‌లో గ్రామంలో వీధిలైట్లలో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఏప్రిల్ 21

కొత్తూరు మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతు న్నాయి. గ్రామంలోని మల్లాపూర్, మల్లాపూర్ ఎస్సీ వాడ, రెడ్డిపాలెం ప్రాంతాల్లో సుమారు 200 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని అన్ని వీధుల్లో వెలుగులు నింపడం ద్వారా రాత్రి వేళల్లో ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ దీపాల ఏర్పాటు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాణి, ఉప సర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రభుత్వం తోడు టిజీఐ ఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.





21 ఏప్రిల్ తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి.

సంగారెడ్డి జిల్లా కంది మండలం కంది గ్రామ పంచాయతీ పరిధిలో దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని వారు ఆత్మన్యూ న తా భావానికి లోను కాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి సూచించారు. సోమవారం కందిలో నిర్వహించిన తీవ్రమైన వైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్పైనల్ కార్డ్ ఇంజురీస్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలోని దివ్యాంగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతోపాటు అర్హులైన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దివాంగుల సమస్యల పరిష్కారంలో పంచాయతీ ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సిఐఏటి రాష్ట్ర అధ్యక్షులు ఎండి షఫీ హైమద్ మాట్లాడుతూ తీవ్రమైన వైకల్యం కలిగిన దివ్యాంగులకు ప్రత్యేక నెలసరి ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. బ్యాటరీ వీల్ చైర్ల ద్వారా పదిమంది దివ్యాంగులకు మొబిలిటీ కలగడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అసాద్ ఖాన్, పంచాయతీ సభ్యులు మొహమ్మద్ గౌస్, ఎండి తయ్యబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రాష్ట్ర మహిళా నాయకురాలు జి ప్రవీణ తదితరులు బ్యాటరీ చైర్మన్ అందుకున్న దివ్యాంగులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న డిసిసిబి మాజీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం





21 ఏప్రిల్ మంగళవారం తెలుగు జ్యోతి దినపత్రిక సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి . సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జన్మదిన వేడుకలు సంగారెడ్డి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం డిసిసిబి ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పూలమాలతో సత్కరించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, మండల పట్టణ, పార్టీ అధ్యక్షులు కార్యవర్గ కమిటీ సభ్యులు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచులు, మాజీ సర్పంచులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ లు ,మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, జెడ్పిటిసి సభ్యులు,మాజీ ఎంపీపీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు శ్రేయోభిలాషులు పాల్గొని పూల బొకే లు అందించి, కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు.

# శేరిలింగంపల్లి గ్రామంలో నాబి శిల (బొడ్డురాయి) దేవత ప్రతిష్ఠాపన మహోత్సవం

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఏప్రిల్ 21:

శేరిలింగంపల్లి గ్రామంలో నాబి శిల (బొడ్డురాయి) దేవత ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఈ నెల 24, 25, 26 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు శేరిలింగంపల్లి గ్రామ కమిటీ ప్రకటించింది. గ్రామ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్న ఈ మహోత్సవం సంప్రదాయాలు, ఐక్యత, భక్తి భావాలను ప్రతిబింబించేలా నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాల వివరాల ప్రకారం, ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం 10:05 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రహోమం, మంటపారాధన, బ్రాహ్మణ సేవలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 4:00 గంటలకు మంటప దేవత ఆహ్వానం, ప్రతిష్ఠా హోమం జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు జలాధివాసం, శయనాధివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం, ఫలాధివాసం నిర్వహించబడతాయి. రాత్రి 9:05 గంటలకు అఖండ సేవ కొనసాగుతుంది. ఏప్రిల్ 25 శనివారం ఉదయం 7:05 గంటలకు దేవతామూర్తుల ఉత్థాపన స్నానం, శైల లేపనం జరుగుతుంది. ఉదయం 8:00 గంటలకు యంత్ర స్థాపన, మూర్తి స్థాపన ప్రధాన కార్యక్రమంగా నిర్వహించబడుతుంది. ఉదయం 10:00 గంటలకు ఐదు వాస్తు హోమాలు, ఉదయం 11:10 గంటలకు బలి హరణ జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు అభిషేకం, అలంకరణ అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు గడప కడతలు, ఊరేగింపు, పోతరాజు, నరసింహ ఎడ్లు, పంబల్లు, బ్రాహ్మణ సేవలతో గ్రామ ప్రదక్షిణ నిర్వహించబడుతుంది. ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 9:05 గంటలకు గ్రామ బోనాలు, పోతరాజులు, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలు జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు బోనాల దేవతల కుంభం, ఊరంతా రంగం కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ మూడు రోజుల పాటు గ్రామంలో మాంసాహారం, మద్యం పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని పెద్దలు, యువత, మహిళలు మరియు పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ మహోత్సవాన్ని ఘన విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుక మరింత వైభవంగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.
ప్రతిష్ఠాపన కార్యక్రమం శ్రీమతి ౘ శ్రీ టీ. కృష్ణ, టీ. రేణుక చేతుల మీదుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు రవి యాదవ్, ప్రధానకార్యదర్శి దేవులపల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# చేగుర్ గ్రామంలో 25వ తారీకు జరిగే హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**కమిటీ సభ్యులు సిఐ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేత**



తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 21

నందిగామ మండల పరిధిలోని చేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ నెల 25వ తేదీన జరగనున్న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్‌ను కలిసి కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక అందజేశారు.హిందూ సమ్మేళన కార్యక్రమం విజయోత్సవంగా నిర్వహించేందుకు స్థానిక నాయకులు, కార్యకర్తలు సన్నాహాలు వేగవంతం చేశారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. శాంతియుతంగా కార్యక్రమం నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం అందించాలని సిఐ ప్రసాద్‌ను అభ్యర్థించారు. హిందూ సమ్మేళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో సిసి రోడ్డు, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్, ప్రతినిధి ఏప్రిల్ 21

కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రెడ్డిపాలెం కమాన్ నుండి అక్కి వేణిగూడ వరకు నిర్మించనున్న సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. గ్రామంలో రోడ్డు సదుపాయం మెరుగుపడటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా మల్లాపూర్‌లో లబ్ధిదారులు స్వర్ణలత, ధరణి కుమార్ కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ గృహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు పేదల జీవన స్థాయిని మెరుగు పరుస్తున్నాయని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, సర్పంచులు దయానంద్ గుప్తా, బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు చిర్ర సాయిలు, ఉప సర్పంచ్ స్వరూప, సీనియర్ నాయకులు బాల్ శివ రెడ్డి, చెన్నారెడ్డి, బల్వంత్ రెడ్డి భారీగా పాల్గొన్నారు.

